
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 23, ఫిబ్రవరి 2026
పేజీలు:4

## వైభవంగ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు



**ఓరుగంటి సైదులు, (ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఫిబ్రవరి 22**

మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో24 వ వార్షిక బ్రహ్మోత్సవాలు వికాస తరంగిణి శాఖ, ఆలయ నిర్వహణ మిగతా 2లో..






# చిన్నారి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## కుమ్మెర మల్లన్న ఆలయంలో మృతి చెందిన చిన్నారికి న్యాయం చేయాలి

**కల్వకుర్తి/నాగర్ కర్నూల్ (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 22:**

నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలోని మల్లన్న దేవస్థానం వద్ద గొడవ కారణంగా మూడేళ్ళ చిన్నారి మృతి చెందిన సంఘటనలో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పలు ప్రజా సంఘాలు ఆదివారం నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగాయి. వీరికి మద్దతుగా ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు కార్య కర్తలతో రోడ్డుపై బైఠాయించారు. సంఘటనపై స్పందించిన పలు సంఘాలు రెండు రోజుల నుంచి ఆందోళన బాట పట్టగా ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, వివిధ ప్రజా సంఘాలు డీఎస్పీని కలిశారు. కొట్టిన అగ్ర వర్ణాలపై కాకుండా బాధితులపై కేసు నమోదు చేయడాన్ని నిలదీశారు. పాప మృతుకి కారకులపై హత్య కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. అంత మంది అగ్రవర్ణాలు కలిసి గణేష్ ను చితకబాదినా వారిపై కేసు నమోదు చేయకపోడం అగ్ర వర్ణాల వారికీ వత్తాసు పలకడమేనన్నారు. తక్షణమే మృతి చెందిన 3నెలల పాప తల్లి మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయాలనీ వారు డిమాండు మిగతా 2లో..



## కుమ్మెర ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ

- పసిపాప పోస్టుమార్టం ఆధారంగా విచారణ
- ముగ్గురిని అరెస్టు చేశాం
- డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్


3



## బైకు, కారు ఢీకొని యువకుడు మృతి

2









# చిన్నారి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. సంఘటనపై పూర్తి విచారణ చేపట్టి రెండు రోజుల్లో సంఘటనకు బాధ్యులపై కేసు నమోదు చేస్తానని డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చినా సంతృప్తి చెందని నాయకులు అక్కడే పోలీసు స్టేషన్ ముందు రాస్తారోకో చేపట్టి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బాధితులకు న్యాయం చేసే వరకు ఆందోళన విరమించబోమని కరాఖండిగా చెప్పారు.


బాధ్యులైన 8 మందిని అరెస్టు చేయాలనీ, పాప మృతికి కారకులైన వారిపై హత్య కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. రాస్తారోకో అనంతరం కుమ్మెర గ్రామానికి బయలుదేరి వెళ్లారు. గ్రామంలో వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బి సి ఇంటలెక్చువల్ కోరం వ్యవస్థాపక చైర్మన్ శ్రీ టి.చిరంజీవులు ఐఏఎస్ రిటైర్డ్ అంబేద్కర్ చౌరస్తాలో బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబాదు సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు రామయ్య డిఎస్పి జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ పృథ్వీరాజ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ టిఆర్ఎస్ డీఎస్పీ సిపిఎం ఇతర ప్రజా సంఘాల కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని నిరసన నిర్వహించారు.



# వైభవంగ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు శనివారం రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా ఆగమ శాస్త్రానుసారం వేదమంత్రోచ్చారణల నడుమ స్థానాచార్యులు ఓలేటి యాదగిరా చార్యులు, ఆలయ అర్చకులు ఆరుట్ల శ్రీకాంతాచార్యులు, ఓలేటి గీతచార్యులు, అంగరంగ వైభవోపేతంగా చేశారు. ఈ కళ్యాణ వేడుకలో వారు విశ్వక్సేన ఆరాధన, ప్రవర పుణ్యాహవాచనం, పాదప్రక్షాళన, మధుపర్కం యజ్ఞోపవిత ధారణ, జీలకర్ర బెల్లం, మాంగళ్యసూత్ర ధారణ, తలంబ్రాలు, మాల సమర్పణ పూజా కార్యక్రమాలు కనుల పండుగగా నిర్వహించారునిర్వహించారు. భక్తులు ప్రజలు సుభిక్షంగా శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని అర్చకులు కోరారు. ఆదివారం రోజున మహా పూర్ణాహుతి, బలిహరణం, నవ కలశ స్నపనం చక్రతీర్థం, సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, మహా పుష్పయాగం, ద్వాదశ ఆరాధనలు, ద్వాదశ ప్రదక్షిణలు, తీర్థ ప్రసాద వినియోగము పండిత ఆరాధన కార్యక్రమాలను దనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు గీతా రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీ నరసింహారావు, డాక్టర్ కిరణ్ కుమార్, కొత్త యాదగిరి రెడ్డి, లయన్ వెంకట్ రెడ్డి, మల్యాల వెంకటేశ్వరరావు తమ్మి ఉపేందర్, మోహన్‌రెడ్డి, నాళ్ళ కృష్ణమూర్తి, చలువాది సత్యనారాయణ తమ్మెర వీరభద్రరావు, ఇమ్మడి రాంబాబు బోనగిరి శంకర్, కోనే ప్రభాకర్, చలువాది సత్యనారాయణ, కుందూరు గీతా రెడ్డి, ప్రసూన, అనుపమ విజయలక్ష్మి రేణుక, శోభ, ఇందిర, ఆలయ కమిటీ సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# బైకు కారు ఢీకొని యువకుడు మృతి

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 22:

బైకు కారు ఢీకొని రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి మండల పరిధిలోని చోటుచేసుకుంది. ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ జిల్లా పెద్ద వంగరం మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన గుర్రం సంతోష్(28) శనివారం రాత్రి అవుతపురం గ్రామం నుంచి స్వగ్రామం గంట్లకుంటకు బైకుపై వస్తున్నాడు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ కు చెందిన దేవసాని దామోదర్ గంట్లకుంట గ్రామం నుంచి పోచంపల్లి వైపు కారులో వెళుతున్నాడు. ఈ క్రమంలో బైకును కారు ఢీకొట్టడంతో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తండ్రి రామ్మూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పెద్దవంగరలో టీపీటీఎఫ్ అధ్యయన తరగతులు

- పెండింగ్ బిల్లులు, పీఆర్సీ తక్షణ విడుదలకు డిమాండ్



**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-ఫిబ్రవరి 22:**

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బిలులు, పీఆర్సీ తక్షణమే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత డిమాండ్ చేశారు. పెద్దవంగర మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ అధ్యక్షతన ఆదివారం జిల్లా స్థాయి అధ్యయన తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దోజు కవిత పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. రెండేళ్లుగా పీఆర్సీ ప్రకటించకపోవడం దురదృష్టకర మని, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన హెల్త్ కార్డు అంశంపై ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని అన్నారు. ఉద్యోగులకు మరణశాస నంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పె న్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించి బలోపేతం చేయాలని ప్రభు త్వాన్ని కోరారు. కామన్ స్కూల్ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కొత్త పేర్లతో ప్రారంభిస్తున్న పాఠశాలలు ప్రభుత్వ విద్యను బలోపే తం చేయలేవని, కామన్ స్కూల్ విధానమే సమాజం లోని అసమానతలను తొలగించ గలదని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సర్వీస్ రూ ల్స్, లీవ్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూ చించారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం జరిగే ఉద్యమాల్లో టీపీటీఎఫ్ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సాంబయ్య, తండ ప్రభాకర్ గౌడ్, కొండం జనార్ధన్, రాచకొండ ఉపేందర్, పెండ్లి రవీం దర్ రెడ్డి, సంఘ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు సబియా బాను, మండల అధ్యక్ష కార్యదర్శులు చిక్కా ల సతీష్, వల్లాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన పద్మశాలి కౌన్సిలర్లను సన్మానించిన

# అపర్ణ శివరాజు పాటిల్ లింగాయత్

**ఫోకస్ న్యూస్, (భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్)-ఫిబ్రవరి 22:**

సదాశివపేట పట్టణంలో నూతనంగా ఎన్నుకోబడిన పద్మ శాలి కౌన్సిలర్లు ఒకటవ వార్డు న్యాలం అర్జున్ ఫణి కృష్ణ నాగుల మానెమ్మ రాములు వైద్యం ప్రియాంక పవన్ కుమార్ బిట్ల నికిత ప్రేమ్ కుమార్ మరియు పద్మశాలి పెద్దలను పద్మశాలి సేవా సమాజం అధ్యక్షుడు మేకల జనార్దన్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతా ఆనంద్ కుమార్ మరియు పాతకేరి అధ్యక్షుడు చిల్వారి రవి కార్యదర్శి కొంగరి ప్రభు, కోస్గి నర్సింలు. గొల్ల కేరి అధ్యక్షుడు గుజ్జరి ఆంజనేయులు, కార్యదర్శి మధునాల నర్సింలు, హట్కరి పేట అధ్యక్షుడు అడ్డగట్ల మనోహర్, కార్యదర్శి ఎన్నం మల్లేశం, లోపలి కోట అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ,కార్యదర్శి విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం,చికుర్తి అంబయ్య,, గాజుల కృష్ణ, భీమనపల్లి నర్సింలు, చిలువరి మల్లేష్,సోమశంకర్, మధునాల నర్సింహులు, మేనేజర్ చిలువరి వెంకటేశం, గోనె శంకర్, కృష్ణ నాగుల విజయకుమార్,సగం రాములు, శ్రీనివాస్ కోట రవీందర్ విశ్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు నిమ్మాయిల మల్లేశం చింతా జనార్ధన్ పద్మా మాణిక్యం వైద్యం శ్రీశైలం ప్రభాకర్ శ్రీనివాస్ మల్లేశం నర్సింలు, తదితరులు హాజరై సన్మానించారు.






# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 22:**

కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన కంఠం బాల్ చెన్నయ్య కు మంజూరైన రూ.27,000/-ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం గ్రామ సర్పంచ్ భీమయ్య, ఉపసర్పంచ్ కేశవులు, దారమోని గణేష్,SR రవి లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ల సహకారంతో బాధితులకు అందజేయడం జరిగిందన్నారు.



# నిత్య నూతన గీతం

అక్షయ నవమి శుభ సందర్భంగా
వెలిసిన గీతం వందేమాతరం
దేశభక్తి భావన రగిలించె గీతం
వందేమాతరం
దేశస్వాతంత్ర సాధనకు నడుం కట్టి
గొంతు విప్పిన వారందరికీ స్ఫూర్తినిచ్చిన
గేయం వందేమాతరం.

బంకింమ్ చంద్ర చటర్జీ కలం నుంచి
జాలు వారిన అక్షర జ్ఞానం
వందేమాతర గేయం
భారతీయుడిగా పుట్టిన
ప్రతివాడి గుండెల్లో
పలికిన ఘీంకారమే వందేమాతర గేయం

భారతమాత ముద్దుబిడ్డల భక్తిమంత్రం
బ్రిటిష్ వారి గుండెల్లో సింహ స్వప్నమై
నిలిచిన సమర నినాదమంత్రం

మనమంతా ఐక్యమత్యంతో
ఉండాలని కోరుకునే అమృత గీతం.
భారతదేశ ఔన్నత్యాన్ని తెలిపే
మధుర గీతం.

బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడిన
గేయం వందేమాతరం
భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి
స్ఫూర్తినిచ్చిన గేయం వందేమాతరం.

రచన: మంజుల పత్తిపాటి
(మాజీ ఆలేరు వ్యవసాయ
మార్కెట్ కమిటీ డైరెక్టర్)

# కుమ్మెర ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ

**నాగర్ కర్నూల్/కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 22:**

నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో ఈనెల 18న జాతర లో జరిగిన ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ చేసి ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కుమ్మెర మల్లన్న జాతరలో ఈ నెల 17 ,18 ,19 తేదీలలో జరిగిన ఘటన సందర్భంగా ఈనెల 18న చాకలి గణేష్ తనపై దాడి చేయడంతో పాటు తన కుటుంబాన్ని దూషించారని కుమ్మెర గ్రామానికి చెందిన శ్రీను ఎస్ మధు ఎస్ సతీష్ రెడ్డి పవన్ కన్ని శ్రీకాంత్ రెడ్డి నరేష్ తదితరులపై ఫిర్యాదు చేశారన్నారు. వారందరూ తనను చేతులతో కొట్టారని తన కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించారని ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ ఫిర్యాదులోని అంశాలు తొలుత నాన్ కాగ్నిజబుల్ గా కనిపించడంతో దీనిని జనరల్ డైరీలో నమోదు చేయడం జరిగిందన్నారు. కేసు తీవ్రతతో 115(2), 352,3(5) బి.ఎన్.ఎస్ ప్రకారం దర్యాప్తు చేయడానికి అనుమతి కోరుతూ కోర్టుకు అభ్యర్థనను పంపించడం జరిగిందన్నారు. అదే రోజు రాత్రి 8:30 గంటలకు కుమ్మెర గ్రామ నివాసి అయిన ముంద్యాల శ్రీనివాస్ రెడ్డి పోలీస్ స్టేషన్ కొచ్చి ఫిర్యాదు చేశారని అందులో తన గ్రామానికి చెందిన గణేష్ ఆశీర్వాదం కీర్తి చంద్రకళ గౌరమ్మ అనే వ్యక్తులు తనపై రాళ్లతో భౌతిక దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో తెలిపారని వెల్లడించారు. ఈనెల 21న చాకలి గణేష్ భార్య చిలికేశ్వరం మౌనిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ఈ నెల 18న కుమ్మెర జాతరలో తన గ్రామస్తులు తన కుటుంబం పై చేసిన భౌతిక దాడి కారణంగా తన రెండు నెలల కుమార్తె మరణించిందని తెలియజేశారని తెలిపారు. ఈ ఆరోపణ తీవ్రతను దృష్ట్యా సి ఆర్ నెంబర్ 60/2026 అండర్ సెక్షన్ 174 బి ఎన్ ఎస్ ఎస్ కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. చికిత్స పొందుతూ మరణించిన శిశువు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని పోస్టుమార్టం నివేదిక ఆధారంగా ఈ కేసును తదుపరి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమం తర్వాత చిలికేశ్వరం మౌనిక తనపై తన కుటుంబ సభ్యులపై చంపాలిన ఉద్దేశంతో జరిగిన దాడి కులం పేరుతో దూషించారని , ఇట్టి దాడిలో తన కూతురు చనిపోయిందని గ్రామస్తులపై ఫిర్యాదు చేయడంతో వారిపై వివిధ కేసులను నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. అరెస్టు చేసిన వారిలో శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డిలు ఉన్నారన్నారు.

